# APY పౌరుల చార్టర్
## ఈ బ్యాంక్ శాఖచే సేవల సహకారానికి ఒప్పందం

## I. క్రొత్త APY ఖాతాను తెరచుట

- 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసులోని APY చందాదారులు కాగల అందరికీ APY ప్రయోజనాలు మరియు అంశాలను వివరించుట.
- APY చందాదారులు కాగల వారికి APY చందాదారుల నమోదు పత్రాన్ని అందించుట
- APY ఖాతా తెరిచేటప్పుడు చందాదారులకు ఎక్నాలెడ్జ్‌మెంట్ రశీదు మరియు చందాదారుల సమాచార బ్రోచర్‌ను అందజేయుట.
- APY ఖాతా తెరిచిన తర్వాత E-PRAN CARD .
- ఇప్పటికే చందాదారులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు APY ప్రయోజనాలు మరియు అంశాలను వివరించి (భార్య మరియు పిల్లలు) వారు APY ఖాతాలు తెరవడానికి వెసులుబాటు కలిగించుట.
- ఎంచుకున్న ఆటో డెబిట్ తరచుదనానికి అనుగుణంగా వారి సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలలో వారు చెల్లించాల్సిన పొదుపు మొత్తానికి సమానమైన బ్యాలెన్స్‌ను కొనసాగించాలని చందాదారులకు తెలియజేయుట.

## II. సమకూర్పు దశలో ఉండగా అందించే సేవలు

- APY చందాదారులు అభ్యర్ధించినప్పుడు ఖాతా స్టేట్‌మెంటును అందించుట.
- క్రింది వాటికి సంబంధించిన మార్పుల కొరకు APY చందాదారు మార్పుల పత్రాన్ని అందించుట:
  (i) నామినీ/జీవిత భాగస్వామి వివరాలలో మార్పు/దిద్దుబాటు,
  (ii) తరచుదనంలో మార్పు/దిద్దుబాటు,
  (iii) పుట్టిన రోజులో మార్పు/దిద్దుబాటు,
  (iv) ఫించను మొత్తాన్ని పెంచుట లేదా తగ్గించుట,
  (v) బ్యాంకు/APY సేవా ప్రదాతను మార్చుట
- APY ఖాతాలో బ్యాంక్ ఖాతా యొక్క ప్రస్తుత వివరాలను నవీకరించుట.
- ఫించను మొత్తాన్ని పెంచుకుంటున్న సందర్భంలో అదనంగా కట్టవలసిన ఏక మొత్తాన్ని లెక్కించడంలో, ఫించను మొత్తాన్ని తగ్గించుకుంటున్న సందర్భంలోఅంచనా వేయబడిన మొత్తాన్ని సేవింగ్స్ ఖాతాలో జమ అయ్యేటట్లు సహకారం అందించుట.
- APY ఖాతాను నిలకడగా కొనసాగించడంలోని ప్రాముఖ్యతను APY చందాదారులకు తెలియజేస్తూ క్రమరాహిత్యంగా ఉన్న APY ఖాతాల విషయంలో బకాయిపడ్డ మొత్తం మరియు ఆలస్య రుసుమును లెక్కించడంలో సహాయపడుట.
- చందాదారునికి సమస్యలు ఉన్నట్లయితే వాటికి నిబంధనలలో తెలిపిన గడువుల్లోగా పరిష్కారం దక్కేలా చూడటం.

## III. APY నుండి నిష్క్రమించుట

- APY నుండి స్వచ్ఛంద నిష్క్రమణ పత్రాన్ని అందించుట
- ఖాతా మూసివేత పత్రము( మరణ సందర్భంలో) అందించుట / కొనసాగుతున్న APY చందాదారులెవరైనా మరణిస్తే APY క్రింద వారి స్థానంలో వారి జీవిత భాగస్వామి కొనసాగుతారు.
- నిష్క్రమణ తర్వాత APY నిధులు ఖాతాలో జమ అయిన తర్వాత APY చందాదారులు వారి సేవింగ్స్ ఖాతాను మూసివేయాలని తెలియజేయుట.

## IV. NPS స్వావలంబన్ మరియు APY

- ప్రస్తుతమున్న NPS లైట్-స్వావలంబన్ చందాదారులలో 18-40 ఏళ్ళ మధ్య వయోర్హత కలవారు అటల్ పెన్షన్ యోజనకు మారాలని తెలియజేయుట.
- అర్హులైన చందాదారుల నుండి అందుకున్న మార్పు అభ్యర్ధనలను ప్రాసెస్ చేయుట మరియు NPS లైట్ స్వావలంబన్‌లోని బ్యాలెన్స్ మొత్తంతో సహా వారు APY కి విజయవంతంగా మారేలా చూచుట.

**V. APY యాప్‌పై లభించే సమాచారం, డౌన్లోడ్ మరియు ప్రయోజనాలు**

- NSDL యొక్క APY యాప్ విశిష్టతలు, ప్రయోజనాలు మరియు ప్లే స్టోర్‌లో దాని లభ్యతను గురించి తెలియజేయుట.

**VI. సంప్రదింపు వివరాలు**

- **APY సమస్యలను లేవనెత్తుట కొరకు: www.npscra.nsdl.co.in>>Home>>select: NPS లైట్**
- **PFRDA యొక్క APY హెల్ప్‌డెస్క్ (టోల్ ఫ్రీ): 1800 110 069**
- **PFRDA వెబ్‌సైట్: www.pfrda.org.in**